కర్నూలు | నంద్యాల వార్త

14 మార్చి 2023 మంగళవారం పేజీలు 4

భారీ భద్రతతో ఎన్నికలు..

- ఎన్నికల పోలింగ్ ప్రశాంతం : జిల్లా ఎస్పీ

నంద్యాల క్రైం, మార్చి 13, ప్రభాతవార్త:
నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ, నంద్యాల, డోన్ సబ్ డివిజన్‌లోని విస్తృతంగా జిల్లా ఎస్పీ పర్యటించి పలు కేంద్రాలను స్వయంగా సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా క్యూలైన్లు, పార్కింగ్‌ప్రదేశాలు, ఎన్నికలు జరిగే తీరును భద్రత చర్యలను పర్యవేక్షించి అక్కడ విధులు నిర వ్హిస్తున్న పోలీసులు, అధికారులు, సిబ్బందికి పలు భద్రతపరమైన సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు కొనసాగించాలని ఓటర్లు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి ఘటనలకు తావులేకుండా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలు మోహరించాయి. ప్రతిపోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మకంగా వున్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిసారించాం. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించామన్నారు. ఏమైనా అనుకొని సమస్య తెలెత్తినా వెంటనే స్టైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్టైకింగ్ ఫోర్స్ ఆ కేంద్రాల వద్దకు చేరుకుంటాయి. సమస్యను పరిష్కరించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు గైకొంటామన్నారు. ఎన్నికల సిబ్బంది పోలైన బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్‌రూం వద్ద బస్సులో తరలింపు సందర ్భంలో రూట్‌మొబైల్ సిబ్బంది అయా బస్సులకు రక్షణగా ఉంటూ సమయస్ఫూర్తితో విధులు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 61 పట్టభద్రుల, 30 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు, మూడు స్థానిక సంస్థల పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు జరగలేదని ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని తెలిపారు.

2లో

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

: బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్ర

కర్నూలు, మార్చి 13, ప్రభాతవార్త :
కర్నూలు జిల్లాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార దుర్వినియోగం జరిగిందని బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు ఆరోపించారు. ఆయన కర్నూలు నగరంలోని ఎస్ఏపీ క్యాంప్ సీఆర్ఎంఎం పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సరళిని పరిశీలించేందుకు వెళ్లిన తనను కూడా కొన్నిచోట్ల ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి వాహనాలకు సంబంధించిన పాస్ ఉన్నా కూడా పోలీసులు ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నారన్నారు. కొన్ని పోలింగ్ స్టేషన్లలో కొందరు అభ్యర్థుల ఏజెంట్లను సైతం అనుమతించలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదోని ప్రాంతంలో ఉద్యోగుల కోసం ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేసి తీవ్ర జాప్యం జరిగేలా చేశారన్నారు. రెవెన్యూ అధికారులు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి పనులు చేశారని ఆరోపించారు. ఉద్యోగులను ఒకే పోలింగ్ బూత్ కు నిర్దేశించడంతో వందల సంఖ్యలో ఉద్యోగులు సుమారు నాలుగు ఐదు గంటల పాటు వేచి ఉండాల్సి వచ్చింది అన్నారు. మరికొన్ని పోలింగ్ స్టేషన్లలో అధికార పార్టీ నాయకులకు ఒకరకంగా ఇతర అభ్యర్థులకు మరో రకంగా అధికారులు స్పందించారని... ఇదంతా పూర్తిగా అధికార దుర్వినియోగమేనని ఆయన అధికారులపై దుమ్మెత్తి పోశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చిన్నపాటి సమస్యలు మినహా ఎక్కడ వివాదాలు చోటు చేసుకోలేదు. కర్నూలు ఉమ్మడి జిల్లాలో జరిగిన పోలింగ్లో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యధికంగా స్థానిక సంస్థల కోటాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదు కాగా, ద్వితీయ స్థానంలో టీచర్స్ పోలింగ్ నిలిచింది, తృతీయ స్థానంలో పట్టబదుల పోలింగ్ ఉంది. కాగా టీచర్స్ పట్టభద్రుల నియోజకవర్గం రాయలసీమ పశ్చిమ నియోజకవర్గం కావడంతో కర్నూలు, అనంతపురం, కడప ఉమ్మడి జిల్లాలు. ఇందులో పోలింగ్ శాతం కర్నూలు జిల్లాలోని తక్కువగా ఉండడం గమనార్హం. సాధారణ ఎన్నికల కన్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు ఉండడంతో పోలింగ్ శాతం బాగా ఉండే అవకాశాలు ఉన్నాయి. కానీ ఈ దఫా కర్నూలు జిల్లాలో ఇతర జిల్లాలతో పోలిస్తే పోలింగ్ శాతం తక్కువగా నమోదయింది. ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల కోట ప్రశాంతంగా జరిగింది. ఆయా ప్రాంతాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులలో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు , ఎంపీటీసీలు, జడ్పిటిసిలు వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఒక అభ్యర్థితో పాటు ప్రతిపక్ష పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు రంగంలో ఉన్నారు. అయితే అధికార పార్టీకి భారీగా బలం ఉండడంతో ప్రతిపక్ష పార్టీ క్రాస్ ఓటింగ్ చేసే అవకాశం ఉందన్న కోణంలో స్థానిక సంస్థల ఎన్నికల బూతుల వద్ద నాయకులు కాపు కాశారు. పోలింగ్ బూతులకు కొద్ది దూరంలో ఓటు వేసేందుకు వచ్చిన స్థానిక సంస్థల ప్రతినిధులను మరోమారు హెచ్చరిస్తూ ఓటు తమ పార్టీకే వేయాలంటూ సూచించారు.

కర్నూలు, ప్రభాతవార్త :

- స్థానిక సంస్థల కోట 96.43% పోలింగ్
- టీచర్స్ ఎన్నికల్లో 90.26% ఓటింగ్
- పట్టభద్రుల ఎన్నికల్లో 61.66% పోలింగ్
- చెదురు ముదురు సంఘటనలు మినహా.. ప్రశాంతమే
- స్ట్రాంగ్ రూములకు చేరిన బ్యాలెట్ బాక్సులు
- పోలీసు భద్రత పాటు అభ్యర్థుల ఏజెంట్ల కాపలా

ప్రశాంతంగా.. పోలింగ్...!

• వివరాలు 2లో

ఓటు హక్కు వినియోగించుకున్న.. నగర మేయర్

కర్నూలు మున్సిపల్, మార్చి 13, ప్రభాతవార్త:
స్థానిక సంస్థల ఎన్ని కల్లో నగర మేయర్ బి వై రామయ్య పాల్గొని ఎమ్మె ల్యే కాటసాని రాంభూ పాల్‌రెడ్డి, నగర కార్పొ రేటర్లతో కలిసి తమ ఓటు హక్కును వి ని యో గిం చ ుకున్నారు. ఈసందర్భంగా వారు సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నందు వీరు తమ ఓటును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

కర్నూలు మున్సిపల్, మార్చి 13, ప్రభాతవార్త:
స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్నూలు నగరంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నందు కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ నగర కార్పొరేటర్లతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ప్రతినిధులు ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఇటుక దందా..ఇష్టారాజ్యం..!

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటుకల బట్టీలు
- నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం
- పట్టించుకోని అధికారులు

చట్టాలు ఎన్ని వచ్చినా అక్రమార్కులకు చుట్టాలుగానే మారుతున్నాయి. అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అవినీతి పరుల ఆగడాలు మూడు ఇటుకలు.. ఆరు బట్టీలుగా కొనసాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా ఇటుక బట్టీలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. భూ పరిరక్షణ చట్టం 129-12 లో పేర్కొన్నట్లుగా వ్యవసాయానికి పనికి రాని భూముల్లో ఇటుక బట్టీలు నిర్వహించాలి. అయితే గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా పంట భూముల్లోనే ఇటుకల బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అధికారులకు మామూళ్లు చెల్లించి అడ్డదారుల్లో బట్టీలు నిర్వహిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.

ఎమ్మిగనూరు ప్రభాతవార్త:

ఎమ్మిగనూరు మండలంలోని పట్టణ శీవారులో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీ వ్యాపారులు దందా నిర్వహిస్తున్నారు. రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటుక బట్టీలు కార్మికుల బతుకులను చిధ్రం చేస్తుండడంతో పాటు జీరో వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అక్రమంగా వ్యాపారం నిర వ్హిస్తున్న వ్యక్తులు బట్టీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయడంలో నిర్ల్యక్ష్యం వహిస్తున్నారు. కొందరు ఏలాంటి అనుమతులు లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘించినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు పట్టణ శీవారులో, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మొత్తం 30కు పైగా ఇటుక బట్టీలు నడుస్తున్నట్లు సమాచారం. అయితే స్థానిక అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారే తప్ప ఇటుకల బట్టీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

-యథేచ్ఛగా వ్యాపారం..

ఎమ్మిగనూరు పట్టణ శీవారు, మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారులు పన్నుల చెల్లింపును పట్టించుకోవడం లేదు. కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకొవాల్సి ఉంటుంది. కొందరు ఏలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారులు సాగిస్తున్నారు. వాల్టా చట్టాన్ని తుంగలో తోక్కుతూ చురువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి ఏలాంటి రాయల్టీ చెల్లించడం లేదని తెలుస్తోంది. దాదాపు లక్షలు విలువ చేసే మట్టిని ఇటుకల బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు అటవీ ప్రాంతం నుండి కట్టెలను సేకరించి ఇటుకలను కాల్చడానికి వినియోగిస్తున్నట్లు సమాచారం.కొన్ని ఇటుకల బట్టీలు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకొవడంతో ఇటుకలను కాల్చేట పుడు వచ్చే పొగ, దుమ్ము వల్ల వాహనదా రులు రోడ్డు ప్రమాదాలకు గురైన సంఘట నలు కూడ చోటు చేసుకున్నాయి.

• వివరాలు 2లో

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటువేసిన టీజి భరత్

కర్నూలు న్యూసిటి, మార్చి 13, ప్రభాతవార్త:
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమెల్సీ ఎన్నికల్లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. సోమవారం నగరంలోని ఎమ్మెల్సీ ్ ఎన్నికల్లో కొత్తపేటలో 278 పోలింగ్‌బూత్‌లో ఆయన ఓటు వేశారు. ఈసందర ్భంగా పట్టభద్రులందరు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని భరత్ ఓటర్లను కోరారు. అనంతరం నగరంలో పోలింగ్ జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లి పోలింగ్ సరళిని భరత్ పరిశీలించారు.

శ్రీ పరమపూజ్య కుమార్ పండితారాధ్యుల స్వాములకు ఘన స్వాగతం

- 12 ఏళ్లుగా బళ్లారి నుంచి శ్రీశైలంకు పాదయాత్ర
- 121 అడుగుల శ్రీశైల మల్లన్న స్వామి ధ్వజ వస్త్రంతో ప్రదర్శన

2లో

జిల్లాలో పోలింగ్ ప్రశాంతం..

- జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 93.63 శాతం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ 70.90 శాతం

నంద్యాల, మార్చి 13, ప్రభాతవార్త:
జిల్లాలో పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలు చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. జిల్లాలోని ఆత్మకూరు, డోన్, నంద్యాల, రెవిన్యూ డివిజన్ పరిధిలో జరిగే పోలింగ్ సరళీని సిసి కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పుటేజ్ నుంచి పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ లేదు. మధ్యాహ్నం 2 గంటల వరుకు ఎమె ల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలు 50.15 శాతం పోల్ అవ్వగా, టీచర్ ఎమ్మెల్సీ 76.93 శాతం పోలింగ్ అయింది. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా, బయట విడియో కెమెరాల ద్వారా పోలీస్‌సిబ్బంది ప్రతి ఓటరును పరిశీలించారు. జిల్లాలోని 29 మండలాల్లో జరిగిన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు హక్కు కల్పించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సాయంత్రం 4 గంటలకు 70.90 శాతం పూర్తికాగ అందులో ఓటర్లు 54,929 మంది ఉండగా 38,947 మంది, టీచర్ ఎమ్మెల్సీలో 4,426 మంది ఓటర్లు ఉండగా 4,144 మంది ఓటుహక్కు వినియోగించుకొని 93.63 శాతం సద్వినియోగం చేసుకున్నారు. ఈఎన్నికలు సజావుగా జరగడంతో జిల్లా యంత్రాంగం అంతా ఊపిరిపీల్చుకున్నారు. కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డిల అధ్వర్యంలో సిబ ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులైన సర్పంచులు, ఎంపిటిసిలు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, జడ్పీటిసిలు, కో-అప్షన్ సభ్యులైన ఎమ్మెల్యేలు 584 మంది ఉండగా వారిలో 557 మంది 95.37 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఈనెల 15 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం..

- 124 సెంటర్లలో సిసి కెమెరాల మధ్య పరీక్షలు
- ఒక్కనిమిషం అలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదు

నంద్యాల విద్య, మార్చి 13, ప్రభాతవార్త
ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఈనెల 15 నుంచి ఏప్రిల్ 4వ తేది వరకు నిర్వహించబడునని అందుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి సోమవారం తెలిపారు. వివరాల మేరకు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 124 సెంటర్లలో కర్నూలు 73 సెంటర్లలో మొదటి సంవత ్సరం 23,610 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత ్సరం 26,057 మంది, నంద్యాల్లో 51 సెంటర్లలో మొదటి సంవత ్సరం 12,178 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత ్సరం 14,792 మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇందుకుగాను 44 పోలీస్‌స్టేషన్లలో ప్రశ్నపత్రాలు మూడుసెట్లను భద్రపరచడం జరిగిందన్నారు. 17 పరీక్ష కేంద్రాలను సమస ్యత్మక కేంద్రాలుగా గుర్తించడమైంది. 17 రూట్లలో పరీక్షలు రాయబోయే విద్యార్థులకు పరీక్ష సమయానికి బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్డీసి డిఎంను కోరారు. 124 సెంటర్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. అన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా కం ట్రోల్‌రూం పర్యవేక్షణలో పరీక్షలు జరపాలని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శేషగిరిబాబు ఆదేశాల మేరకు ఈపరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షలకు హాజరయ్యే చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఏవరు కూడసెల్‌ఫోన్లు పరీక్ష కేంద్రంలోకి తీసుకురాకూడదు. 9 గంటలకు ఒక్కనిమిషం అలస్యమైనా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు.పరీక్ష కేంద్రాలను తనిఖీచేయడానికి 6 ఫ్లయింగ్‌స్క్వాడ్‌లను, 12 సిట్టింగ్‌స్క్వాడ్‌లను, అబ్జర్వర్లులు హైపర్ కమిటీ మెంబర్లు, డిఇసి మెంబర్లు అకస్మిక తనిఖీలు చేస్తారని తెలిపారు. సమావేశంలో నాగభూషణం రెడ్డి, లాలేప్ప, ప్రభుచరణ్, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోలింగ్

తరువాయి.. ఇక టీచర్స్ నియోజకవర్గంలో కొన్ని బూతుల సమీపంలో కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉండి తెలిసిన ఉపాధ్యాయులు అక్కడికి వస్తే వారితో ముచ్చటించారు. అయితే కర్నూలు జిల్లాలో టీచర్స్ నియోజకవర్గం పోలింగ్ ఇతర జిల్లాలతో పోలిస్తే తక్కువగానే నమోదయింది. పట్టభద్రుల నియోజకవర్గం ఓటింగ్ ఒకింత హుషారుగానాగిందని చెప్పవచ్చు. ఎక్కడికక్కడ పట్టబద్రులు బూతుల వద్ద హడావిడి చేశారు. అధిక సంఖ్యలో ఉన్న పట్టభద్రులు పోలింగ్ బూతుల వద్దకు చేరుకోవడంతో హడావిడి బాగా కనిపించింది. ఆయా అభ్యర్థుల ఏజెంట్లు పట్టబద్రులకు సూచనలు సలహాలు ఇచ్చారు. పట్టబద్రుల నియోజకవర్గం ఓటింగ్ బాగా జరిగింది. కొన్ని పోలింగ్ బూతుల వద్ద పోలింగ్ సమయం అయిపోయిన ఓటర్లు బారులు తీరి నిలబడ్డారు.

సహకరించిన వారికి కృతజ్ఞతలు : కర్నూలు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు

కర్నూలు జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, విజయవంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు పేర్కొ న్నారు. ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిన నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించామన్నారు.. జిల్లాలో పట్టభద్రుల ఎన్నికలకు 74 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 27 పోలింగ్ కేంద్రాలు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఆరు పోలింగ్ కేంద్రాలు, మొత్తం 107 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించామన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకు న్నామన్నారు.. జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందన్నారు.ఎన్నికల నిర్వహణ విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరు ఎంతో కష్టపడి పనిచేశారని, ఇందు కోసం సహకరించిన ఎన్నికల అధికారులు, సిబ్బందికి, పటిష్టమైన బందొబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందికి, మండల, డివిజనల్, జిల్లా స్థాయి ఎన్నికల సిబ్బందికి, నోడల్ అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు జన్మ హక్కు: మాజీ జడ్పిటిసి

మద్దికెర,మార్చి 13,ప్రభాతవార్త : ఓటు జన్మహక్కు..రాజ్యాంగం స్వతంత్రంగా కల్పించిన హక్కు..ఓటు హక్కును ముసలితనంలోనూ అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నా..తన ఓటును వినియోగించుకోవాలని మాజీ తెదేపా జడ్పిటిసి పురుషోత్తంచౌదరి అన్నారు. దాదాపు 10కి.మీల దూరంలో ఉన్న మద్దికెర మండల కేంద్రంలోని కెవిఆర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు టిడిపి మాజీ జడ్పిటిసి పురుషోత్తం చౌదరి సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతకుముందు పోలింగ్ సరళిని పత్తికొండ తాలుక టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు పర్యవేక్షించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు కొత్త సంప్రదాయాన్ని వైసిపి తీసుకొచ్చిందని దీని వల్ల వారి పార్టీకి నష్టం వాటిళ్లుతుందన్నారు. మండలంలో మొత్తం 70శాతం మంది ఓటర్లు టిడిపిని బలపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత తాలుక నాయకుడు చంద్రశేఖర్‌గౌడ్,రంగయ్య,పెరవలి రామాంజనేయులు తదితరులున్నారు.

శ్రీ పరమపూజ్య కుమార్ పండితారాధ్యుల స్వాములకు ఘన స్వాగతం

కోడుమూరు,మార్చి 13 ప్రభాతవార్త ఃి గత 12 ఏళ్లుగా కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా సండూరు తాలుకా నుంచి శ్రీ పరమపూజ్య కుమార పండితారాధ్యుల మహాస్వాముల ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా శ్రీశైలంకు పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది కూడా కర్ణాటక నుంచి బయల్దేరిన స్వాముల భక్త బృందం సోమవారం సాయంత్రం కోడుమూరుకు చేరుకుంది. ఈ పాదయాత్రను కొనసాగిస్తున్న భక్త బృందానికి స్థానిక వీరశైవ లింగాయుతుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఆ బృందంతో కలిసి పట్టణ పురవీధుల గుండా సన్నాయి మేళాలలో ప్రదర్శనలు నిర్వహించారు. గత 12 సంవత్సరాల నుంచి శ్రీశైలం భ్రమరాంభ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలతో పల్లకిసేవ నిర్వహించుకుంటూ శివనామస్మరణలు చేస్తూ పాదయాత్ర ద్వారా శ్రీశైలం వెళ్తున భక్త బృందాన్ని చూసేందుకు స్థానికులు భారీగా తరలివచ్చారు. ఈ కార్య క్రమంలో వీరశైవ లింగాయుతుల సంక్షేమ సంఘం సభ్యులు జంగం సర్వేశ్వరయ్య,మఠం శివప్రసాద్, మెడికల్ మహేష్,శెట్టి వీరప్ప,శెట్టి సతీష్,రంగాపురం బసన్న,ఎస్.జి దామోదర్,ఎస్.జి శ్రీకాంత్,ఎస్.జి చంద్ర శేఖర్, ఎస్.జి సతీష్,ఆకుల రమేష్,బి.క్రిష్ణ,గాజుల క్రిష్ణమోహన్,ఆకులు రాము,ఆకుల కాశీ విశ్వనాథ్,ఆకులు రవీంద్ర,ఆకుల ధనుంజయ,ఆకుల నాగప్ప,బి.పరమేష్,శెట్టి రవి,శెట్టి అనీల్,శివకుమార్,హోలగుంద మంజునాథ్, వెంకటగిరి వెంకటేశ్వరప్ప,శేఖరయ్యస్వామి, చంద్రశేఖర్ స్వామి,కున్నూరు వీరయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇటుక దందా..ఇష్టారాజ్యం..!

తరువాయి.. – కార్మికులకు దక్కని భరోసా..

ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఏలాంటి భరోసా లేకుండా పోయింది. ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ డబ్బులకు తీసుకువచ్చి వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. ముందుగా కొంత డబ్బు వారికి అడ్వాన్స్‌గా ఎరవేసి తక్కువ వేతనంతో ఎమ్మిగనూరు పట్టణంలో పుట్టగొడుగుల్లా వెలసిన ఇటుకల బట్టీల్లో పని కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పనిచేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీయాలి. కార్మికులు ఎక్కడైతే పనిచేస్తారో అక్కడ రేకులతో షెడ్డు నిర్మాణం, స్నానం చేయడానికి మరుగుదోడు తాత్కలికంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కార్మికుల పిల్లలు చదువుకు దూరంగా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వారానికి ఒకసారి ఖర్చుల కోసం సామాగ్రికి కొంత డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. నెల తరువాత వారు పనిచేసిన వేతనానికి చెందిన డబ్బులు చేతికి లేదంటే వారు తీసిన బ్యాంకు ఖాతాలోకి తప్పనిసరిగా జమచేయాలి. నిబంధనలకు విరుద్దంగా జరుగుతున్న ఇటుకల బట్టీల వ్యాపారంపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకొవాల్సిన అవసరముంది. కాని ఇటుకల బట్టీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇటుకల బట్టీ యాజమాన్యం ఆడిందే ఆట..పాడిందే పాటగా తయారైయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎమ్మిగనూరు పట్టణ శీవారులో నిబంధనలకు విరుద్దంగా ఉన్న ఇటుకల బట్టీలపై చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు.

- రోడ్డు పక్కనే ఉన్న ఇటుక బట్టీలను తొలగించాలి:

మహేంద్ర (పిడిఎస్‌యూ జిల్లా ప్రదానకార్యదర్శి)

ఎమ్మిగనూరు పట్టణ శీవారు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఇటుకల బట్టీలు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకొవడంతో ఇటుకలను కాల్చేటప్పుడు వచ్చే పొగ, దుమ్ము వల్ల వాహనదారులు ప్రయాణించేటప్పుడు వారి కళ్లలో పడి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. పుట్టగొడుగుల్లా ఏర్పాటు చేసుకున్న ఇటుకల బట్టీల నందు కార్మికులకు ఏలాంటి మౌళిక వసతులు కల్పించకుండా వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. కార్మికుల పిల్లలను పాఠశాలలకు పంపకుండా చిన్న పిల్లలతో కూడ పనులు చేయించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇప్పటికైనా అధికారులు స ్పందించి రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన ఇటుకల బట్టీలను తోలగించాలి.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

హోళగుంద,మార్చి 13,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హోళగుందలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికలు అధికారి లక్ష్మినారాయణ తెలిపారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జరిగిన ఎన్నికల పోలింగ్‌లో 6మంది టీచర్లగాను ఆరుమంది టీచర్లు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. అలాగే పట్టభద్రులు 528కి గాను 431మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను మండల తహశీల్దార్ హుసేన్‌సాహెబ్,ఎంపిడిఓ దాసునాయక్, ఆర్ఐ దినోజ్ రాజశేఖరన్ సిబ్బందితో పరిశీలించారు. మొత్తానికి హోళగుందలో 81.6శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్ఐ అబ్దుల్ జహీర్ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

16న శ్రీ సుంకులమ్మ అవ్వ దేవి,మారెమ్మ దేవిల కుంభోత్సవం

హోళగుంద,మార్చి 13,ప్రభాతవార్త : ఈ నెల 16న మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో వెలసిన శ్రీ సుంకులమ్మ అవ్వ,మారెమ్మ అవ్వ దేవిల కుంభోత్సవం నిర్వహిస్తున్నట్లు మల్లమ్మ,కె ఉచ్చన్న,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వస్తి శ్రీ విజయబ్యుదయ శాలివాహన శఖం 1944శ్రీ శుభకృత్ నామ్ సంవత్సరం ఫాల్గుణ బహుళ నవమి ఈ నెల 16 నుండి 17వ తేదీ వరకు శ్రీ సుంకులమ్మ,మారెమ్మల అవ్వల కుంభోత్సవం జరుగునని తెలిపారు. 16న గురువారం 5.05గంటలకు గంగిపూజ,రాత్రి 9.35కు సుంకులమ్మ,మారెమ్మ అవ్వ దేవిల ముఖ దర్శనం, ఫాల్గున బహుశ దశమి 17న శుక్రవారం తెల్లవారుజామున 3.35గంటలకు మేటి కుంభోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం భక్తుల కుంభోత్సవాలు జరుగుతాయని తెలిపారు. కోగిలతోట గ్రామస్తులు,భక్తులందరు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల కృపాకటాక్షాలకు పాత్రులు కావాలన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో ఓటుకు నోచుకోని పట్టభద్రులు

మద్దికెర,మార్చి 13,ప్రభాతవార్త : దేవుడు వరమిచ్చినా పుజారి వరం ఇవ్వనట్లుగా ఉంది..మండల అధికారుల తీరు..రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ఓటుకు నోచుకోకుండ మండలంలో చాలామంది పట్టభద్రులు దూరమయ్యారు. ఎలక్షన్ కమీషన్ ఫిబ్రవరి 23వరకు చివరి తేదీగా ప్రకటించింది. చివరి తేదీల్లో మండలంలో చాలామంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అనేకమంది అభ్యర్థులకు ఓటులిస్ట్‌లో పేర్లు లేకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. ఈ సందర్భంగా జాబితాలో పేరు లేని వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ అప్లై చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు మా ఇంటి వద్దకు రెవెన్యూ అధికారులు వెరిఫికేషన్‌కు రాకుండానే తిరస్కరించడం ఎంతవరకు సమంజసమన్నారు పట్టభద్రులకే ఇంత అన్యాయం జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఆన్‌లైన్‌లో అప్లై చేసిన ఐడి నంబర్‌తో ఎలక్షన్ కమీషన్ వారికి ఫిర్యాదు చేస్తామని ఇక్కడ చేసినటువంటి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడతామని ఓటుకు దూరమైన పట్టభద్రులు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

కొత్తపల్లి,మార్చి 13,ప్రభాతవార్త: మండలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 631 మంది పట్టభద్రులకు గాను 496 మంది తమ ఓటును వేశారు. 42 మంది ఉపాధ్యాయులకు గాను 42 మంది తమ ఓటును వినియోగించుకున్నారని తహసిల్దార్ చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, నేతలు హాయిగా ఊపిరి పీల్చుకున్నారు.

నేడు శ్రీ మారికాంబదేవి,దేవమ్మ దేవిల కుంభోత్సవం

హోళగుంద,మార్చి 13,ప్రభాతవార్త : మండల పరిధిలోని ఇంగళదహాల్ గ్రామంలో వెలసిన శ్రీ మారికాంబదేవి, దేవమ్మ దేవిల రథోత్సవం,కుంభోత్సవ కార్యక్రమం నేడు జరుగనున్నట్లు గ్రామపెద్దలు,గ్రామస్తులు తెలిపారు. 14న మంగళవారం ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు పందిరి,10.30గంటలకు తనువుబిందె,రాత్రి 7.30గంటలకు రథోత్సవం,మేటీ కుంభోత్సవం,15న బుధవారం ఉదయం 5గంటలకు ఉదయ కుంభోత్సవం,16న గురువారం 10.30గంటలకు పోతప్ప గావు కార్యక్రమం జరుగనున్నట్లు గ్రామపెద్దలు ,గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రముఖులు,గ్రామస్తులు తెలిపారు.

పట్టభద్రుల 79శాతం, ఉపాధ్యాయులు 90శాతం ఓట్లు నమోదు

వెలుగోడు,మార్చి 13,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉర్దు బాలికల పాఠశాలలో జరిగిన పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు 79శాతం ఓటు నమోదు కాగా ఉపాధ్యాయులు 93 శాతం ఓటు నమోదు చేసుకున్నట్లుగా డిప్యూటి తహసీల్దార్ శ్రీనువాసులు తెలిపారు. సోమవారం ఉదయం నుంచి ఓటర్లు భారులు తీరి తమ ఓటును వేశారు. పట్టభద్రుల్లో 1860 మందికి గాను 1462 మంది తమ ఓటును వేశారు. అలాగే ఉపాధ్యాయుల్లో 103 మంది గాను 96 మంది ఓటు వినియోగించుకున్నారు. సభ్యులు అధికంగా పోటీ చేయడంతో బ్యాలెట్ పెద్దదిగా పోలింగ్ ఆలస్యంగా జరిగింది. మాజీ ఎమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దంపతులు వారి కుమార్తె తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జగన్‌మోహన్ భారీ భంధోబస్తూ ఏర్పాటు చేశారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

నందవరం, మార్చి 13, ప్రభాతవార్తఃి ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని నందవరం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ఎంపిపి పాఠశాలలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగ పట్టభ ద్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండల పరిధిలో 1056 మంది పట్టభద్రులకు గాను 884 మంది ఓటింగ్‌లో పాల్గొనగా 83.3 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉపాధ్యాయుల ఓటర్లు 22 మందికి గాను 22 మంది ఓటు వినియోగించుకున్నారు. మొత్తం 100 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఎన్నికల జోనల్ అఫీసర్ సుధాకర్‌బాబు ప్రకటించారు. పోలింగ్ కేంద్రాన్ని డిప్యూటి కలెక్టరు రమాకాంతరెడ్డి పరిశీలించారు. డిప్యూటి కలెక్టరు వెంటన తహశీల్దార్ నిత్యానందరాజు, ఎంపిడిఓ కృష్ణమూర్తి, ఎఎస్ఐ ఆనంద్, హెడ్‌కానిస్టేబుల్ రాముడు, ఆంజనేయులు, నాగరాజు, పోలీసులు నాగరాజు, మల్లిఖార్జున, హనుమంతు, విఆర్వోలు చిన్నకొండన్న, భీమన్నగౌడ్, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో ప్రశాంతంగా పోలింగ్..

– పట్టబద్రులు 80 శాతం పోలింగ్ – ఉపాధ్యాయులు 93శాతం పోలింగ్

గోనెగండ్ల మార్చి 13 ప్రభాతవార్త : మండల కేంద్రమైన గోనెగండ్లలో సోమవారం పట్టబద్రులు,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల ఒట్లు ప్రశాంతంగా ముగిశాయి.ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది.దాదాపు 80శాతం పోలింగ్ జరిగినట్లు అదికారులు తెలిపారు.124 పోలింగ్ బూత్‌లో 46 మంది ఉపాధ్యాయుల ఓట్లకు గాను 43 ఓట్లు పోల్ ఆయ్యాయి.దీంతో ఉపాధ్యాయ పోలింగ్ 95 శాతం జరిగింది.అలాగే 247 పట్టబద్రుల పోలింగ్ బూత్‌లో 850ఓట్లకు గాను 672 ఓట్లు పోల్ ఆయ్యాయి.247/ఏ పోలింగ్ బూత్‌లో 666 ఓట్లకు గాను 549 ఓట్లు పోల్ ఆయ్యాయి. దీంతో పట్టబద్రుల ఓట్లు మొత్తం 1516 ఓట్లకు గాను 1221ఓట్లు పోల్ ఆయ్యాయి. డిప్యూటీ కలెక్టర్ వెంకటరమణారెడ్డి మద్యహ్నం పోలింగ్‌ను పరిశీలించారు.అలాగే డీఎల్‌పీవో నూర్జహన్ కూడా పోలింగ్ కేంద్రలను పరిశీలించారు.పోలింగ్ ఎలా జరుగుతుందని అదికారులను అడిగి తెలుసుకున్నారు.

భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు

– ఎంఎల్‌సి బిటి నాయుడు,తిక్కారెడ్డి

మంత్రాలయం,మార్చి 13,ప్రభాతవార్త: ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి పార్టీ బలపరచిన గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపునుఎవరూ ఆపలేరని టిడిపి ఎంఎల్‌సి బిటి నాయుడు,టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డిలు అన్నారు.సోమవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వర్గంవారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని ఆ వ్యతిరేక ఓటు మా అభ్యర్థికి వేసినట్లు తెలిపారు.కాబట్టి టిడిపి పార్టీ బలపరచిన ఎంఎల్‌సి అభ్యర్థి తప్పకుండా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి,చావడి వెంకటేష్, హనుమంతు, నరసింహులు,లక్ష్మణ్,చంద్ర,రామయ్య,వీరేష్,వీరన్నగౌడ్,అమర్‌పనాథ్‌రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి,యోబు,సల్మాన్‌రాజు, చిదానంద,వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో ప్రశాంతంగా ఎంఎల్‌సి పోలింగ్

మంత్రాలయం,మార్చి 13,ప్రభాతవార్త: మండల కేంద్రమైన మంత్రాలయంలో ఎంఎల్‌సి ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి.ఉదయం నుండే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు.స్థానిక హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.మండలంలో 643 మందిపట్టభద్రులకు గాను 536 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదేవిధంగా 26 మంది ఉపాధ్యాయులకు గాను 23 మంది ఓటును వేశారు.పట్టభద్రులు 83 శాతం ఓట్లు పోలవ్వగా ఉపాధ్యాయులు 97 శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలుజరుగకుండా సిఐ శ్రీనివాసులు,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలోఅధికారులు స్వాధీనం చేసుకొని ఎమ్మిగనూరుకు తరలించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపిదే విజయం

తుగ్గలి,మార్చి 13,ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమె ల్సీ ఎన్నికల్లో వైసిపి విజయం సాధిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వినర్ హనుమంతు,జడ్‌పిటిసి పులికొండ నాయక్,తుగ్గలి మోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో 73శాతం ఓట్లు నమోదు కావడం జరిగిందన్నారు. నమోదైన ఓట్లలో వైసిపికే అధిక శాతం నమోదు కావడం జరిగిందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. రాష్ట్రంలో సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాల వలనే విజయం సాధిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.తుగ్గలి శేఖర్,రామకొండ సుధాకర్‌రెడ్డి, అట్లా బసిరెడ్డి,రాతన ఉమామహేశ్వరరెడ్డి,రాంపల్లి నాగభూషణం రెడ్డి,చెన్నంపల్లి సుంకన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.

దేవస్థాన ఒప్పంద ఉద్యోగికి ఆర్థిక సహాయం

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి13,ప్రభాతవార్త: శ్రీశైలందేవస్థానం నందు అన్నప్రసాద వితరణ విభాగంలో పోరుగుసేవల విధానంలో విధులు నిర్వర్తిస్తున్న బి.రామాంజనేయులు అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది.కాగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా సోమవారంనాడు శ్రీశైలందేవస్థానం నందు పనిచేయుచున్న ఒప్పంద మరియు పోరుగుసేవల సిబ్బంది వారి నెలవారి జీతం నుండి ఒకరోజు వేతనం మొత్తాన్ని రూ.2,73,128/లను డిమాండు డ్రాప్టును మరియు నగదును మరణించిన ఉద్యోగి భార్య బి.లావణ్యకు ఈఓ ఎస్.లవన్న చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

విద్యార్థులు ఒక ఆశయంతో చదవాలి

నందికొట్కూరు,మార్చి 13,ప్రభాతవార్త: విద్యార్థులు తల్లి దండ్రులను దృష్టిలో పెట్టుకొని ఒక ఆశయంతో చదవాలని నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జీ తిరుమలరావు తెలిపారు. సోమవారం ఆయన పట్టణంలోని బిసి బాలుర వసతి గృహాన్ని జడ్జి సంధర్శించారు. ఈ సంధర్భంగా ఆయన విద్యార్థులకు వసతి గృహంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, నాణ్యమైన ఆహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతు విద్యార్థులు, విద్యార్థినీలు చట్టాలపై అవగాహన ఉండాలని, చదవుతో పాటు సమాజం పట్ల సేవాభావం కలిగి ఉండాలని విద్యార్థినీలు తమ సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, మీ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, వసతి గృహంలో సమస్యలు ఉంటే తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అరున్‌కుమార్, వెంకటరమణ, మద్దయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

హాలహర్వి,మార్చి 13,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హాలహర్విలో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7గంటల నుంచి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద అధికారులు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో 295 ఓటర్లు ఉన్నారని తహశీల్దార్ మల్లికార్జున తెలిపారు. ఇందులో 255మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. మండలంలో 88శాతం పోలింగ్ జరిగినట్లు ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన హాలహర్వి ఎస్ఐ విజయ్‌కుమార్,ఎంపిడిఓ ఆంటోనికి వైసిపి నాయకులు భీమప్పచౌదరి,అర్థగేరి శ్రీనివాసులు,వెంకటేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల నిర్వహణ పరిశీలన ప్రత్యేక అధికారి వంశీకృష్ణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

దేవనకొండ,మార్చి 13,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన దేవనకొండలో సోమవారం పట్టభద్రులు,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 8గంటల నుంచి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలో పట్టభద్రులు 1244ఓటర్లకు గాను 891మంది,టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్లు మొత్తం 46కు గాను 42మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పిఒ హరీష్ తెలిపారు. పత్తికొండ డిఎస్పీ శ్రీనివాస్,పత్తికొండ సిఐ రామకృష్ణారెడ్డి,తహశీల్దార్ సుదర్శనం,ఎంపిడిఓ గౌరీదేవిలు ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు. స్థానిక ఎస్ఐ భూపాలుడు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా గట్టి బందోబస్తు నిర్వహించారు. మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన గ్రాడ్యుయేట్ ఓటర్లు మునిరంగడు,రత్నమ్మ దంపతులు చంటిబిడ్డతో వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

పత్తికొండ,మార్చి 13,ప్రభాతవార్త: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును క్యూలైన్‌లో నిలబడి తమ అభ్యర్థులకు ఓటు వేసి సంతోషంగా బయటకు వచ్చారు. ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌లను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఆర్డీఓ కార్యాలయం నందు ఎంపిటిసి, జ

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఓట్లు చిత్ర విచిత్రాలు

-మాజీ ఎమ్మెల్యే భూమా, పార్లమెంటు కార్యదర్శి ఫిరోజ్

నంద్యాల టెక్కె, మార్చి 13, ప్రభాతవార్తః జిల్లాలోని పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయని ఓట్లలో అర్హత లేనప్పటికి ఓటర్లుగా వైసీపీ నాయకులు ఓటును నమోదుచేసుకోవడం ఎంతవరకు సబబు అంటూ మాజీ ఎమె ల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి పార్లమెంటు కార్యదర్శి ఫిరోజ్‌లు ప్రశ్ని ంచారు. సోమవారం ఎన్నికల సరళిని పరిశీలించారు. పాణ్యం మండలంలోని కొండజూటూరు గ్రామంలో ఓ నాయకుడు ఇంటర్ చదివినప్పటికి పోస్టుగ్రాడ్యుయేట్ చదివినట్లు సర్టిఫికెట్ సృష్టించి ఓటరుగా నమోదుచేసుకోవడం జగన్ పాలనలోనే జరిగిందటూ పేర్కొనా ర్నారు. ఇది దొంగ ఓటర్లుగా సృష్టించి అక్రమంగా గెలిచేందుకు ప్రయత్నాలు చేశారని ఆరోపిం చారు. ఉపాధ్యాయ ఓటింగ్ సరళిని చుస్తుంటే వైసీపీ ప్రభుత్వానికి ముచ్చెమటలు పడుతున్నాయని వారి చైతన్యంలో వచ్చిన మార్పు రాబోయే అసెంబ్లీ ఎన్నికలు వైసీపీ ఓటమికి ఇది నాందికావాలని ఆయన పేర్కొన్నారు. ఓ పోలింగ్ కేంద్రంలో టిడిపి అభ్యర్థి భూమిరెడి రామగోపాల్‌రెడ్డి గెలుపుకోసం ఓటరును అడ్డగించడంతో అక్కడ పోలీసులతో భూమా వాగ్వివాదం చేశారు. చివరికి అతను నిజమైన ఓటరు కావడంతో ఆతను ఓటు వేసేందుకు అనుమతించారు. నంద్యాల నియోజకవర్గం పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని అయన పరిశీలించారు. ఓటర్లకు నమస్కరిస్తు భూమిరెడ్డి గెలుపుకు సహకరించాలని ఆయన అభ్యర్థించారు. ఈయన వెంట మంచాల విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు మాబువలి, పిచ్చికే నాగార్జున, మాజీ కౌన్సిలర్ ముడియం కొండారెడ్డి, పట్టణ అధ్యక్షులు మణియార్ ఖలీల్, చింతకుంట విశ్వేశ్వర్‌రెడ్డి, బా ్యంకు తిమ్మయ్యతో పాటు పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఓటర్లలో వెల్లివిరిసిన చైతన్యం

-4,444 మంది ఓటర్లలో 4,164 ఓట్లు నమోదు
-ఐదు మండల కేంద్రాల్లో పూర్తి ఓటు హక్కు వినియోగం

నంద్యాల విద్య, మార్చి 13, ప్రభాతవార్తః జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం జరిగాయి. ఇందులో ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోవడంలో ఒక వినూత్న ఒరవడిని సృష్టించారు. బ్యాలెట్ బాక్సుల్లో ఓటు నిక్షిప్తం చేశారు. ఈనెల 16వ తేదిన ఓట్ల కౌంటింగ్ అనంతపురంలో జరగనుంది. జిల్లాలో 29 మండలాల్లో ఓటింగ్ సరళిని చుస్ు ంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఓటు వేసినట్లు అధారాలు కనిపిస్తున్నాయి. ఓటు హక్కు వినియోగించుకోవడంలో వీరు ముందంజలో ఉన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు పైసలు ముట్టినాయన్న ఆరోపణలతో వారి ఓటుహక్కు వినియోగించుకోవడంలో కొంత అయోమయానికి గురయ్యారన్న సంఘటనలు బయటకు వచ్చిన ఓటర్ల ద్వారా తెలిసింది. జిల్లాలో అవుకులో 54 మంది, దొర్నిపాడులో 19 మంది, కొత్తపల్లె మండలంలో 42 మంది, గడివేములలో 43 మంది, బేతంచెర్లలో 95 మంది, మహానందిలో 34 మంది ఉపాధ్యాయులు పూర్తిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. బనగానపల్లెలో 343కు 334, కొలిమిగుండ్లలో 66కు 59, కోవెలకుంట్లలో 200కు 187, సంజామలలో 46కు 44, ఉయ్యలవాడలో 21కి 20 ఆళ్లగడ్డలో 246కు 238, పాణ్యంలో 75కు 71, నంద్యాల్లోని రెండు బూత్‌ల్లో 1710 ఓట్లకు 1555, చాగలమర్రిలో 113కు 112, వెలుగోడులో 103కు 96, పాములపాడులో 36కు 35, ఆత్మకూరులో 210కి 203, నందికోట్కూరులో 275కు 265, పగిడ్యాలలో 77కు 73, శ్రీశైలంలో 35కు 31 మంది, ప్యాపిలిలో 26కు 25 మంది, డోన్‌లో 237కు 218 మంది, మిద్దుతూరులో 38కి 35 మంది, బండిఆత్మకూరులో 65కు 64 మంది, జూపాడుబంగ్లాలో 48కి 43 మంది, గోస్పాడులో 71కి 68 మంది, రుద్రవరం 38కి 36 మంది, శిరివెళ్లలో 69కి 65 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తానికి కేవలం 280 మంది ఉపాధ్యాయులమాత్రమే వివిధ కారణాలతో ఓటుహక్కును వినియోగించుకోలేకపోయారు. వీరిలో వచ్చిన చైతన్యాన్ని చూసి ప్రభుతా ్వనికి వ్యతిరేకంగా ఓటు వేసిఉంటారని పరిశీలకులు భావిస్తున్నారు.

కొట్టూరు బసవేశ్వర స్వామి నూతన ఆలయం ప్రారంభం

హోళగుంద,మార్చి 13,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హోళగుందలో గ్రామపెద్దలు రాజాపంపన్నగౌడ్,శివ శంకర్‌గౌడ్‌ల ఆద్వర్యంలో సోమవారం పాల్తూరు కల్లుహళ్లే హిరే మఠం శ్రీ చెన్నవీర మహాస్వాములు జంగమర హొసహళ్లి పురవర్గ మఠం బాలతపస్వి శ్రీ ఆజాత శంభులింగ మహాస్వాముల నందిపుర అభినావ శరదేశ్వర శివాచార్య మహాస్వాముల చేతుల మీదుగా గ్రామప్రజల ఆరాధ్యదైవం శ్రీ కొట్టూరు బసవేశ్వర స్వామి నూతన ఆలయం,కళశ ప్రతిష్టాపన కార ్యక్రమం నిర్వహించినట్లు గ్రామపెద్దలు పేర్కొన్నారు. వేకువజామున చిన్నారులు కళశాలు చేతపట్టి వీరశైవ లింగాయితీలు కలిసికట్టుగా బస్టాండ్ వద్ద ఉన్న పెద్దబావి నందు విశేష పూజలు నిర్వహించి అక్కడ నుండి గంగాజలాన్ని మహిళలు పూర్ణకుంభంతో ఊరేగింపు తీసుకెళ్లి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం పూర్ణకుంభం,జలంతో స్వామి వారికి జలాభిషేకం,రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన,బిల్వార్చన,ఆకుపూజ వంటి విశేష పూజలు చేశారు. అర్చకుల మంత్రోచ్చరణ మద్య ఈ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల పీఠాధిపతులు అమృత హస్తాలతో నూతన ఆలయానికి కళశ ప్రతిష్టాపన చేశారు. అలాగే విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ బంధుభాందవులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పురుషుల హోం టీం కబడ్డీ పోటీలు

తుగ్గలి,మార్చి 13,ప్రభాతవార్త : మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో శ్రీ చౌడేశ్వరిదేవి ఉగాది పర్వదినం సందర్భంగా ఈనెల 21,22వ తేదీల్లో రాష్ట్రస్థాయి పురుషుల హోం టీం కబడ్డీ పోటీలను గ్రామప్రజల ఆద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి సయ్యద్ సుల్తాన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ కబడ్డీ పోటీలలో మొదటి విజేతకు రూ.20వేలు సయ్యద్ సుల్తాన్ తండ్రి సయ్యద్ బొజ్జలు,,2వ విజేతకు రూ.15వేలు షేక్ చిట్టి మస్తాన్‌వలి,3వ విజేతకు రూ.10వేలు కొండా వెంకట్రాముడు,లంకాయపల్లి సురేష్,4వ విజేతకు రూ.5వేలు అంగడి చిన్న భాషలు అందచేయడం జరుగుతుందని తెలిపారు. కబడ్డీ పోటీలలో అన్నదాన కార్యక్రమాన్ని గ్రామప్రజలు,పెద్దల ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సౌండ్ సిస్టం దాత లక్ష్మన్న విలేకరి చెన్నంపల్లి రూ.5వేలు,ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ రైడర్‌కు రూ.1000లు,బెస్ట్ డిపెండర్‌కు రూ.1000లు,బెస్ట్ ఆల్‌రౌండర్‌కు రూ.1000లు అందచేయడం జరుగుతుందని తెలిపారు. కబడ్డీ పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన టీంలు 20వ తేదీలోపు తన టీం పేరు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 7780248219, 9100549910,630159505ను సంప్రదించాలని కోరారు.

అర్‌డిఓ కార్యాలయంకు అర్టీసిబస్సులో తరలించిన బ్యాలెట్ బాక్స్‌లు

పగిడ్యాల, మార్చి 13,ప్రభాతవార్త : పగిడ్యాల జెడ్పీపాఠశాలలో నిర్వహించిన పశ్చిమరాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం జంబో బ్యాలెట్ బాక్స్‌లను సోమవారం రాత్రి 7.20 గంటలకు అత్మకూరు అర్‌డీఓ కార్యాలయానికి అర్టీసి బస్సులో పోలీస్ ఎస్కార్ట్‌తో తరలించారు. పట్టభద్రులు 1256మందికిగాను 974మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు 77మంది వుండగా 73మంది బాత్రమే తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. బ్యాలెట్ బ్యాక్స్‌లను తహశీల్దార్ భరతి, ఎంపిడిఓ బివి.రమణ, నందికొట్కూరు రూరల్ సిఐ సుధాకరెడ్డి, ముచ్చుమర్రి ఎస్‌ఐ నాగార్జున బ్యాలెట్ బాక్స్‌లతోపాటు ఎన్నికల సిబ్బందిని బస్సు ఎక్కించి అత్మకూరు అర్‌డిఓ కార్యాలయం ఎస్కార్టుతో పంపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి.రమణ మాట్లాడుతూ అత్మకూరు అర్‌డిఓ కార్యాలయం తరలించిన అనంతరం అక్కడినుంచి అనంతపురం తరలించిడం జరుగుతునీ ఈ నెల 16వతేదీన ఫలితాలు ప్రకటించడం జరుగుతుందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుభాన్, విఆర్‌ఓ నాగన్న, పంచాయతీ కార్యదర్సులు, ఉపేంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, విఆర్‌ఏలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

కుమార స్వామికి విశేష అభిషేకం

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి13,ప్రభాతవార్త : శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమార స్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికా నక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మ ణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవ గా(సర్కారిసేవగా) నిర్వహి ంచబడింది.ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి,ఈఓ లవన్న లు పాల్గోన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారా రోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

ప్రశాంతంగా ముగిసిన ఎంఎల్‌సి ఎన్నికలు

- 73శాతం ఓటింగ్ నమోదు

తుగ్గలి,మార్చి 13,ప్రభాతవార్త : మండల కేంద్రమైన తుగ్గలిలో సోమవారం జిల్లా పరిషత్ పాఠశాల నందు జరిగిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. 1350మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 981మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 25మంది ఉపాధ్యాయులకు గాను 23మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహశీల్దార్ రవి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 73శాతం ఓటు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. సోమవారం ఉదయం నుండి ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రం వద్దకు తరలిరావడంతో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కాస్త ఆలస్యమైంది. బ్యాలెట్ పేపర్ పెద్దది కావడంతో క్యూలైన్‌లో ఓటర్లు చాలాసేపు గడపాల్సి వచ్చింది. అయినప్పటికీ ఓటర్లు మాత్రం ఎలాంటి నిరుత్సాహానికి గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి,తుగ్గలి ఎస్‌ఐ మల్లికార్జున పోలీస్ సిబ్బందితో పర్యవేక్షిస్తూ ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఏజెంట్లు కూడా కలిసిమెలిసి ఉండి పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగు పోలింగ్ కేంద్రానికి పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు,ఉపాధ్యాయులు భారీ స్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి13,ప్రభాతవార్త : శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామములో జరిగిన ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.స్థానికంగా ప్రాజెక్టు హైస్కూలు నందు ఏర్పాటు చేసిన ఎన్నికల ఓటింగ్ నిర్వహణా కే ంద్రంకు పట్టభద్రులు,ఉపాధ్యాయులు అదిక సంఖ్యలో తరలివచ్చి తమ యొక్క ఓటు హక్కును వినియేగించుకున్నారు.పోలింగ్ కే ంద్రం ప్రారంభమైనప్పటి నుండి 10.30గంటల వరకు పోలింగ్ నమొదు మందకోడిగా సాగిన తిరిగి 11.00 గంటల నుండి పోలింగ్ నమొదు ప్రక్రియ వెగవంతం కావడం జరిగింది.అదే విధంగా పోలింగ్ కే ంద్రం వద్ద శ్రీశైలం మండల తహశీల్దార్ రాజే ంద్రసింగ్ పర ్యవేక్షణలో పోలింగ్ సజావుగా సాగింది.కాగా శ్రీశైలం సర్కిల్ ఇన్స్ పేక్టర్ దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సా ్థనిక టుటౌన్ ఎస్.ఐ గంగయ్య తమ సిబ్బంది విధులను నిర్వర్తించడం జరిగింది.శ్రీశైలం,లింగాలగట్టు,సుండిపెంటలో మొత్తం పట్టబద్రులు 890 మంది కాగా ఉపాద్యాయులు 34 మంది ఓటింగు కోరకు జాబితాలో నమొదు చేసుకోవడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు.పట్ట బద్రులు 890 మంది కాగా వారిలో ఓటు హక్కును వినియెగించుకున్నవారు 653 మంది ఓటు హక్కును వినియేగించుకోని 73.37/ శాతము ఓట్లు పోలింగు అవ్వడం జరిగిందని,అదే విధంగా ఉపాధ్యాయ ఓటర్లు 34 మంది కాగా వారిలో 31 మంది ఓటు హక్కును వినియేగించుకోని 91.17/ శాతము ఓట్లు పోలింగు అవ్వడం జరిగిందని చెప్పారు.పోలింగు కేంద్రం వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ముగియడంతో అదికారులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రొసైడింగ్ అఫీసర్ రమేష్,సెక్టోరల్ అఫీసర్ శ్రీనివాసులు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

దొంగ ఓటువేసేందుకు వచ్చిన వ్యక్తిపై కేసునమోదు - సిఐ

పగిడ్యాల, మార్చి 13,ప్రభాతవార్త : రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం పగిడ్యాల జెడ్పీపాఠశాలలో ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 306 పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు 163పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పట్టభద్రులు 1256మంది ఉండగా అందులో 974మంది తమ ఓటుహక్కును వినిగించుకోగా 77.54శాతం పోలింగ్ అయినట్లు తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి. రమణ తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులు 77మంది ఉండగా 73మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 94.80శాతం ఓట్లు నమోదైనట్లు తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి.రమణ తెలిపారు. పట్టభద్రులు భారులుతీరి వుండటంతో ఉదయం 8గంటలనుంచి సాయంత్రం 4గంటలవరకు ఎన్నికలపోలింగ్ నిర్వహించవలసి వుండగా భారులుతీరి వుండటంతో వారికి టోకన్లు అందజేశారు. సాయంత్రం 5.55గంటలవరకు వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి.రమణ ఉదయం 8గంటలనుంచి సాయంత్రం పోలింగ్ ముగిసేవరకు పర్యవేక్షించారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా నందికొట్కూరు రూరల్ సిఐ సుధాకరెడ్డి అదేశాలమేరకు ముచ్చుమర్రి ఎస్ నాగార్జున బందో బస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా ఎన్నికలు ముగియడంతో అధికారులు నాయకులు ఊపిరిపీల్చుకున్నారు.

దొంగఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి పోలీసుల అదుపులో : ముచ్చుమర్రి గ్రామానికి చెందిన బాల కృష్ణ తన సోదరుడి ఓటు హక్కు వినియోగించుకునేందుకు పట్టభద్రుల పోలింగ్ కేంద్రంలోకి వెళ్ళారు. సంతకం చేయమని పోలింగ్ సిబ్బంది స్లిప్ ఇచ్చారు.సంతకంరాదనీ వేలిముద్రవేస్తానని చెప్పడంతో ఏజెంట్ గమనించి పిఒ దృష్టికి తీసుకెళ్లారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముచ్చుమర్రి ఎస్ నాగార్జున అదుపులోకి తీసుకున్నారు. ఈనేపథ్యంలో నందికొట్కూరు రూరల్ సిఐ సుధాకరెడ్డి పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన విషయం చెప్పడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించమనీ అదేశించారు.దొంగ ఓటువేసేందుకు వచ్చిన బాలకృష్ణపై కేసునమోదు చేస్తున్నట్లు సిఐ సుధాకరెడ్డి తెలిపారు.

జూపాడుబంగ్లా, మార్చి 13, ప్రభాతవార్త : శాసన మండలి పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతగా ముగిసాయి. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఆదర ్శపాఠశాలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కోవిడ్ నిభందనలు పాటిస్తూ తహశీల్దార్ పుల్లయ్య ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద వైద్యశిభిరం ఏర్పాటు చేశారు.ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ ప్రకియ కొంతసేపు మందకోడిగా సాగినా..తదనంతరం ఓటర్లు ఒక్కసారిగా తరలివచ్చి క్యూలైన్‌లో నిచివున్నారు. ఓటింగ్ ప్రకియ 4గంటల వరకు కొనసాగింది.మండలంలో మొత్తం 941 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా 794 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఇందులో 595 మంది పురుషులు,199 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదే విధంగా 48 మంది ఉపాధ్యాయులు ఉండగా అందులో 43 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఇందులో 31 మంది పురుషులు, 12 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మానత్వం చాటుకున్న అధికారులు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వచ్చిన పులువురు వికలాంగులకు తహశీల్దార్ పుల్లయ్య యాదవ్, సిఐ సుధాకరెడ్డి, ఎస్‌ఐ వెంకటసుబ్బయ్యలు అండగా నిలిచారు. పోలింగ్ కే ంద్రంలోకి వికలాంగులను తీసుకెళ్ళి తమ ఓటుహక్కు వినియోగించుకునే విధంగా సహకరించి మానత్వం చాటుకున్నారు. అంతటితో ఆగని వారు దిశ పోలీసులు వాహనంలో పోలింగ్ కేంద్రం నుండి వారిని బయటకు తీసుకెళ్లారు. దీంతో పలువురు షభాష్ పోలీస్ అని ప్రశంసించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రామాంజనేయ నాయక్ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించారు.

ప్యాపిలిలో 85శాతం, జలదుర్గంలో83శాతం నమోదు

ప్యాపిలి మార్చి13(ప్రభాతవార్త): పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలలో ప్రధాన ఘట్టమైన పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రమైన ప్యాపిలి పట్టణంలోని జడ్పి ఉన్నతపాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్‌ను ప్రారంభించారు. ప్యాపిలి పట్టణంలో 1,016 పట్టభద్రుల ఓటర్లు ఉండగా, 825 మంది పట్టభద్రులు తమ ఓటుహకు ్కను వినియోగించుకున్నారని, 85శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో 25 మంది ఉపాధ్యాయ ఓటర్లుఉండగా పూర్తిస్థాయిలో ఉపాధ్యాయ ఓటర్లు ఓటు వేయడంతో వందశాతం ఓటింగ్ నమోదైంది. జలదుర్గం గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 422 పట్టభద్రుల ఓట్లు ఉండగా 351 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 83 శాతం ఓటింగ్ శాతం నమోదైనట్లు అధకిఆరులు ప్రకటించారు. ప్యాపిలి పోలింగ్ కేంద్రానికి వికలాంగుడైన పట్టభద్రుడు వచ్చి ఓటు వేశారు. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ప్యాపిలి సిఐ శ్రీరాములు, ఎస్సై రాకేష్ ఆద్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రక్రియను తాహసిల్దార్, మండల అధికారులు పర్యవేక్షించారు. ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ తీర్పును బ్యాలెట్‌బాక్స్‌లలో నిక్షిప్తం చేశారు. ఎన్నికలలో విజయంపై ఎవ్వరికి వారే ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

గూడూరు,మార్చి 13 ప్రభాతవార్త ః గూడూరు మండలంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించిన పోలింగ్ బూతును ఏర్పాటు చేశారు. మండలంలో పట్టభద్రులు మొత్తం 1199 ఉండగా వీటిలో 853 మంది ఓటర్లు తమఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఇందులో పురుషులు 618,మహిళలు 235 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉపాధ్యాయ మండలి స్థానాలకు జరిగిన ఎన్నికల్లో మొత్తం 41 మంది ఓటర్లు ఉండగా వీటిలో 38 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కోడుమూరు సిఐ శ్రీధర్,ఎస్‌ఐ నరేంద్రలు గట్టి పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు ఃసోమవారం గూడూరులో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని కోడుమూరు ఎమ్మేల్యే డాక్టర్ సుధాకర్ పరిశీలించారు. ఈయన వెంట గూడూరు సచివాలయ కో ఆర్డినేటర్ ఎల్.వెంకటేశ్వర్లు, కెడిసిసి డైరెక్టర్ సత్యాలు, సింగిల్ విండో చైర్మన్ ఎల్లారెడ్డి,వైకాపా పట్టణ కన్వీనర్ ఆబేలు, నాయకులు శుభాకర్,ప్రవీణ్,రవిప్రతాప్,దండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు/ఆలూరు రూరల్,మార్చి 13,ప్రభాతవార్త : ఆలూరు మండలంలో సోమవారం జరిగిన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాయ్స్-2లో పోలింగ్ కేంద్రాలను జోనల్ అధికారి సునీత,పోలింగ్ ఆఫీసర్ భీమేష్‌ల ఆద్వర్యంలో ఉదయం 8గంటల నుంచే పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పెద్దసంఖ్యలో తరలివచ్చి క్యూలో నిలబడ్డారు. సాయంత్రం 4గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి పట్టభద్రులు 1088కి గాను 805మంది 73.9శాతం,ఉపాధ్యాయులు 45కు గాను 44 97.7శాతం పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ ఈశ్వరయ్య ఆద్వర్యంలో ఆలూరు ఎస్‌ఐ నాయక్,హాలహర్వి ఎస్‌ఐ విజయ్‌కుమార్ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జోనల్ అధికారి సునీత,తహశీల్దార్ మల్లికార్జున, డిప్యూటీ తహశీల్దార్ విజయ్‌కుమార్,ఆర్‌ఐ బసవన్నగౌడ్‌లు పరిశీలించారు. పోలింగ్ బాక్సులను పత్తికొండ జూనియర్ కళాశాల స్ట్రాంగ్ రూంకు తరలిస్తున్నట్లు జోనల్ అధికారి సునీత పేర్కొన్నారు. ఎన్నికల కేంద్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ పరిశీలించి ఎన్నికలు ఎలా జరుగుతున్నాయని డిప్యూటీ తహశీల్దార్ విజయ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.

నందికొట్కూరులో పట్టభద్రుల పోలింగ్ 76శాతం

- టీచర్స్ పోలింగ్ 90శాతం - మాండ్ర ఓటు వేసేందుకు వెళ్ళగా స్వల్ప ఉద్రిక్తత

నందికొట్కూరు,మార్చి 13,ప్రభాతవార్త: పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓట్లు 2789 పోలింగ్ 79.42 శాతం కాగా, టీచర్స్ ఓట్లు 278 పోలింగ్ 95.32 శాతం పోల్ అయినట్లుగా ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన పోలింగ్ స్వల్ప ఉద్రిక్తతల మధ్య ప్రశాంతగా ముగిసింది. నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఉదయం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మాండ్ర శివానందరెడ్డి ఓటు వేసేందుకు క్యూలైన్ కాకుండ నేరుగా తన అనుచరులతో రావడంతో

చోరీకి గురైన సొత్తు రికవరీ చేసిన పోలీసులు

– పోలీసులను అభినందించిన డీయస్పీ వినోద్‌కుమార్

కౌతాళం, మార్చి13, ప్రభాతవార్త ; సీఐ ఎరిఎషవలి ఆధ్వర్యంలో ఎస్‌ఐ నరేంద్రకుమార్‌రెడ్డి, కౌతాళం పోలీసులు సోమవారం దొంగలను పట్టుకున్నారు. రూ.1,47,835 నగదును, 56 తులాల వెండి, సుమారు 0.480 మి.గ్రా. బంగారాన్ని రికవరీ చేశారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్‌ఐలు వివరాలను విలేకరులకు తెలియజేశారు. బావిగడ్డ గోపీ, ఆనంద్‌రాజు, రాజులు కౌతాళంలోని ఎస్సీ కాలనీకి చెందినవారు. వీరు జల్సాలకు అలవాటు పడి వారి తల్లిదండ్రులు ఇచ్చే డబ్బులు సరిపోక అందరూ కలిసి మాట్లాడుకుని ఈనెల 12వ తేదీన తెల్లవారుజామున ఆరు మంది సదరు దేవస్థానం వద్దకు వెళ్లి నలుగురు వ్యక్తులు బయట కాపలా ఉండగా దేవస్థానంలోకి బావిగడ్డ గోపీ, ఒక వ్యక్తి గేటు దూకి ప్రవేశించి గర్భగుడి ముందు గల ఉచిత దర్శనంలైన్‌లో పెట్టిన స్టీల్ హుండీకి తాళంపై గల ఇనుప కొక్కీని ఇనుప రాడుతో మెండగా హుండీ తాళం వద్ద చేయి దూరేటంతగా రేకును ఓపెన్ చేసి అందులో ఉన్న సుమారు రూ.లక్ష నగదును, కానుకలను దొంగలించారు. ఈ మేరకు ఆలయ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు. కౌతాళం ఎస ఐ నరేంద్రకుమార్‌రెడ్డి, సిబ్బంది హుసేన్‌బాషా, నరేంద్ర, వీరభాస్కర్, వీరేష్‌లు బృందాలుగా ఏర్పాటు అయ్యి సీసీ కెమెరాల ఆధారంగా ముద్దాయిల కోసం వెతుకుతుండగా ముద్దాయిల సమాచారం రాగా కేసును 24 గంటల్లోగా చేధించారు. ముద్దాయిలను అరెస్టు చేసి సొత్తు రికవరీ చేశారు. కౌతాళం శివారులోని రాజులచెరువు వద్ద ముద్దాయిలను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డీయస్పీ వినోద్‌కుమార్ కేసును చేధించిన సీఐ, ఎస్‌ఐ, పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

ఎన్నడు లేనివిధంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- వెల్లివిరిసిన చైతన్యం - ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టం

- ఎండలు సైతం లెక్కచేయని ఓటర్లు - తాగునీరు లేక ఓటర్ల అవస్థలు - దివ్యాంగులకు ర్యాంపు సౌకర్యం లేక అగచాట్లు

నంద్యాల, మార్చి 13, ప్రభాతవార్తః గత కొన్ని సంవత్సరాల క్రితం నుంచి ఎన్నడు లేనివిధంగా పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన తీరు సోమవారం జరిగిన ఎన్నికలు ఓటర్లను ఎంతగానో ప్రభావితం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కడిఎస్సీ నిర్వహించకుండా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండడం, ప్రతి జనవరిలో జాబ్‌క్యాలెండర్ ఏర్పాటు చేస్తానని ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల ముందు మాటచెప్పి మడమతిప్పిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న వ్యతిరేకతను ఓటర్లు స్పష్టంగా తమ ఓటింగ్ ప్రభావితం చేసినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. సహజంగా ఎన్నికల్లో 60 నుంచి 70 శాతం పోలింగ్ పూర్తి అయ్యేది. సామాన్య ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించినా 70 శాతం మించి ఉండేది కాదు, ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రం నిర్వహించిన పోలింగ్ 95 శాతం పూర్తి అయిందంటే ఇక్కడ ఓటర్ల చైతన్యం ఎంత మార్పు తెచ్చిందో ఈ ఎన్నికల ద్వారా రుజువు అవుతుంది. బండిఆత్మకూరు, నంద్యాల పట్టణంలోని పోలింగ్ కేంద్రాల్లో క్యూలైన్లలో 4 గంటల వరకు ఉన్న ఓటర్లకు ఓటు వేసేందుకు హక్కు కల్పించింది. 5.30 గంటల వరకు ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకున్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు, బాలింతలకు, చిన్నారులను సంకలో ఎత్తుకొని ఓటు కోసం క్యూలైన్లలో నిలిచి వున్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి కోసం ఓటర్లు చాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దివ్యాంగులకు ఓటు వేసేందుకు ర్యాంపు సౌకర్యం ప్రతిపోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయాలని అది ఎక్కడా లేకపోవడంతో దివ్యాంగులు ఇబ్బందులు పడ్డారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎండతీవ్రతతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ కేంద్రాల బయట ఎన్నికల అధికారులు ఓటర్ల క్రమసంఖ్యను తెలియజేయకపోవడం స్లిప్పులు ఇచ్చే రెవిన్యూ సిబ్బంది కూడ ఓటు ఎక్కడుందో వివరాలు చెప్పకపోవడం ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. నూనెపల్లె ప్రాంతంలో పొట్టి శ్రీరాములు పోలింగ్ కేంద్రంలో ఓ వ్యక్తి ఓటువేసి బయటకు రావడం వెంటనే స్పృహతప్పిపడి పోవడంతో అక్కడున్న కానిస్టేబుల్ పబ్బతి రంగారావు వైద్యసిబ్బంది మేరీ, సుకన్యలు పరిచర్యలు చేసి అతన్ని బాగుచేశారు. ఫిట్స్ రావడంతో పడిపోయాడని దీంతో అక్కడున్న సిబ్బంది అతనిచేతిలో ఇనుపతాళాలు పెట్టడంతో స్పృహలోకి వచ్చారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జిల్లా కలెక్టరు వైద్యశాఖ సిబ్బంది పనితీరును పరిశీలించారు.అలాగే బండిఆత్మకూరులో పోలింగ్ కేంద్రంలో కొందరు వ్యక్తులు జైబాలయ్య అనే నినాదాలు చేయడం విశేషం. పట్టణంలోని 335,340,344 కేంద్రాల్లో ఎండకు ఓటర్లు బారులు నిలబడ్డారు. తాగునీటి సౌకర్యంలేక, ఎండవేడిమి తట్టుకోలేక, గర్భిణీలు, బాలింతలు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడ్డారు. జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టరు టి.నిశాంతి, డిఆర్వో పుల్లయ్య, ఆర్డీఓలు, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పలువురు సిఐలు,

సీనియర్ టిడిపి నాయకులు సత్యంరెడ్డిని పరమార్శించిన మాండ్ర శివానందరెడ్డి

సత్యంరెడ్డిని పరమార్శిస్తున్న శివానందరెడ్డి

పగిడ్యాల, మార్చి 13,ప్రభాతవార్త : నందికొట్కూరు నియోజకవర్గం సీనియర్ టిడిపి నాయకులు పుల్యాల సత్యంరెడ్డి అనారోగ్యానికి గురికావడంతో సోమవారం నంద్యాల పార్టమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి పరమార్శించారు. పగిడ్యాలలోని సత్యం రెడ్డి స్వగృహానికి వెళ్లిన శివానందరెడ్డి యోగక్షేమాలగురించి అడిగి తెలుసుకున్నారు. అరోగ్య విషయాల గురించి అరాతీశారు.ఈ కార్యక్రమంలో పుల్యాల రాజశేఖరెడ్డి, సిరిగొడు, మహేష్‌నాయుడు, జయసూర్య, పగడం శేఖర్ తదితరులుపాల్గొన్నారు.

ఎమ్మెల్యే శిల్పా తీరుపై తెదేపా నేతలు ఆగ్రహం

ఆత్మకూరు,మార్చి 13,ప్రభాతవార్త: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలోకి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వెళ్ళడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన పోలింగ్‌లో తనకు ఓటు హక్కు లేనప్పటికి ఓట్లర్లు ప్రభావితం అయ్యేలా ఎమ్మెల్యే వారికి నమస్కరిస్తూ తిరగడం ఏంటని, ఆయనను వెంటనే బయటికి పంపాలని టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి అన్నారు. దీంతో ఇరువర్గాల మధ్య కొద్దిసేపు ఘర్షణ చోటు చేసుకోవడంతో పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

ప్రశాంతంగా మగిసిన ఎన్నికలు

మాట్లాడుతున్న ఆదోని డిఎస్పీ వినోద్‌కుమార్

ఎమ్మిగనూరు క్రైం,మార్చి 13 ప్రభాతవార్త: ఎమ్మిగనూరులో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 6 సెంటర్లు, 5 గ్రాడ్యుయేట్, 1 టీచర్స్ కు గాను ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటలకు ముగిసింది. 73.39 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. భారీ భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను తరలించారు. ఈనెల 16న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని బాలికల ఉన్నత పాఠశాల, వీవర్స్ కాలనీ హై స్కూల్‌లో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని ఆదోని డిఎస్పీ వినోద్ కుమార్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. వీరి వెంట పట్టణ సిఐ మధుసుదన్ రావు, పట్టణ ఎస్‌ఐ మస్తాన్ వలి ఉన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు మధ్య పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. సంబంధిత మండలాలకు ఎన్నికల బందోబస్తు నిమిత్తం సెబ్ ఏఎస్పి ఇంచార్జ్‌గా ఉన్నారని, ఇద్దరు డిఎస్పీలు, 12మంది సిఐలు, 23మంది ఎస్‌ఐలు,73మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 170 మంది పోలీసులు,10మంది అడిషనల్ పిసిలు, 40మంది ఏఆర్ పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. బందోబస్తు నిమిత్తం 8 రూట్లను ఏర్పాటు చేసి, ప్రతి రూటుకు ఒక ఎస్‌ఐని మొబైల్ ఇంచార్జీగా కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా తహశీల్దార్ జయన్న, మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి లు కూడ ఎమె ల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

ఓటు వేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె,మార్చి13,ప్రభాతవార్త: పశ్చిమ రాయలసీమ జిల్లాల గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా సోమవారం బనగానపల్లె నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 4గంటలకు ముగిసింది.బనగానపల్లె నియోజకవర్గంలో మొత్తం 7774 గ్రాడ్యుయేట్ ఓటర్లు,710 ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా సాయంకాలం పోలింగ్ ముగిసేసరికి 6299 గ్రాడ్యుయేట్ ఓట్లు,677 ఉపాధ్యాయ ఓట్లు పోలయ్యాయి.దీంతో నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ పోలింగ్ శాతం 80.93,ఉపాధ్యాయ పోలింగ్ శాతం 95.35 నమోదైనట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి తెలిపారు.కాగా నియోజకవర్గంలోని బనగానపల్లె,కోవెలకుంట్ల,అవుకు, కొలిమిగుండ్ల,సంజామల మండలల్లో ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్దకు పెద్దఎత్తున గ్రాడ్యుయేట్ ఓటర్లు తరలివచ్చి తమ తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ స్వేచ్ఛగా,ప్రశాంతంగా జరిగేలా బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో బనగానపల్లె ఎస్‌ఐ పి.రామిరెడ్డి పెద్దఎత్తున బందోబస్తు నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించేందుకు వెలుతున్న జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.పట్టణంలోని యాపీ పాఠశాలలోని 350 పోలింగ్‌లో ఆయన తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.

కట్టుదిట్టంగా పోలీస్‌బందోబస్తు – పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి : ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పర్యవేక్షణలో బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎస్‌ఐ పి.రామిరెడ్డి,పోలీస్ సిబ్బంది పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లను ఏర్పాటు చేసి ఓటర్ల రాకపోకలను క్రమబద్ధీకరించి పోలింగ్ స్వేచ్ఛగా,ప్రశాంతంగా జరిగేందుకు తగు చర్యలు తీసుకున్నారు.నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీలో భాగంగా బనగానపల్లెకు విచ్చేసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు తమదే.....

గడివేముల, మార్చి13, ప్రభాతవార్త ; మండలకేంద్రమైన గడివేములలో సోమవారంనాడు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ పార్టికి చెందిన అభ్యర్థులే గెలుపొందుతారని, ప్రజల మద్దతు తమ పార్టీకి, అభ్యర్థులకు ఉందని పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గడివేములలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని ఆమె టీడీపీ నాయకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయులు వైసీపీ ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్నారన్నారు. సరైన సమయాల్లో ఉద్యోగులకు వేతనాలు అందే పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కరువయ్యాయన్నారు. దీంతో ఉపాధ్యాయులు, పట్టభద్రులు టీడీపీ అభ్యర్థుల వైపే ఉన్నారన్నారు. అఖండ మెజార్టీతో తమ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, గడిగరేవుల శ్రీనివాసులు, ఉండుట్ల గణేష్‌రెడ్డి, వెంకటేష్‌రెడ్డి, మీడియా కో ఆర్డినేటర్ సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మిదేవి, ఐటీడీపీ నాయకులు రాజు, మత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి గెలుపు తథ్యం

:- ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ

ఆలూరు,మార్చి 13,ప్రభాతవార్త : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి గెలుపు తథ్యమని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. సోమవారం ఆలూరు పట్టణంలో పట్టభద్రుల పోలింగ్ సరళిని చూసి ఆమె మాట్లాడుతూ వైకాపా నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా పట్టభద్రుల అభ్యర్థులు తెదేపాకే పట్టం కట్టారన్నారు. వైకాపా నాయకులు చేసిన బెదిరింపులు, డబ్బులకు ఓటర్లు అమ్ముడుపోలేదని ఆరోపించారు. యువకులు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తెదేపా నాయకులు,కార్యకర్తలు తమపై ఎంతో నమ్మకంతో ఆలూరు నియోజకవర్గంలో పగలు,రాత్రి తేడాలేకుండా భూమిరెడ్డి గెలుపు కోసం అహర్నిషలు కృషి చేశారన్నారు. బెంగళూరు,హైదరాబాద్, విజయవాడ,కర్ణాటక తదితర నగరాల్లో ఉన్న యువతీ,యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారన్నారు. పార్టీ తరుపున వారందరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకులు సులక్షణరెడ్డి,తెదేపా మండల కన్వినర్ అశోక్‌యాదవ్,తెలుగు రాష్ట్ర కమిటీ కార్యదర్శి నారాయణరెడ్డి,బిసి సెల్ నాయకులు మణికుర్తి రాజశేఖర్,తుంబళ బీదు మాజీ సర్పంచ్ వెంకటేష్, దేవేంద్ర,చంద్రశేఖర్,రాము తదితరులు పాల్గొన్నారు.

బారులు తీరిన పట్టభద్రుల ఓటింగ్

- సాయంత్రం 6గంటల వరకు జరిగిన పోలింగ్ - వైస్ చైర్మన్‌కు పోలీసులు కోటింగ్

- చిన్నచిన్న వివాదాలతో ముగిసిన పోలింగ్..

ఆదోని,మార్చి 13,ప్రభాతవార్త : పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు,ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలు, స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికలు ఎన్నడూ జరగని విధంగా పాలక పక్షం,విపక్షాలు,ఉద్యోగుల నడుమ పోటాపోటీగా జరిగింది. సబ్‌కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్,నెహ్రూ మెమోరియల్ పాఠశాలల్లో ఉదయం 8గంటలకు మొదలైన పోలింగ్ మద్యాహ్నానికి మీటర్ల చొప్పున బారులు తీరి సాయంత్రం 6గంటలపైన ముగిసింది. మున్సిపల్ స్కూల్ మైదానంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాలక పక్షానికి చెందిన కొందరు ఓటర్లు ప్రభావితం చేస్తున్నారని టిడిపి,వైసిపి నాయకుల మద్య వాగ్వివాదం రేగింది. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్ వద్ద ఘర్షణ వాతావరణం తలెత్తుతుందని గ్రహించి అక్కడ విధులు నిర్వహిస్తున్నటువంటి పోలీసులు లాండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండ అధికార పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్‌కు కోటింగ్ ఇచ్చి ఇరువర్గాలకు చెందిన వారిని తరిమి చెదరగొట్టడంతో అక్కడ వాతావరణం సద్దుమనిగింది. రెవెన్యూ అధికారులు ఓటర్లకు తాగునీరు నిల్వ ఉండడానికి సరైన వసతులు కల్పించలేదని ఓటర్లు నిరుత్సాహ పడేసరికి అధికారులు వెంటనే స్పందించి తాగునీరు, షామియానాలు తెప్పించారు. ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో 519ఓట్లకు గాను 477ఓట్లు 92శాతం పోలింగ్ జరిగింది. స్థానిక శాసన మండలి ఓటును ఎంపి సంజీవ్‌కుమార్,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిలు వినియోగించుకున్నారు. స్థానిక సంస్థల శాసనమండలి ఓట్లు 259ఓట్లు ఉండగా అత్యధికంగా 254ఓట్లు పోలింగ్ జరిగి 98శాతంతో ముగిసింది. పట్టభద్రుల ఎన్నికల్లో 6పోలింగ్ భూతులకు గాను 6064ఓటర్లు ఉండగా 4364ఓట్లు పోలింగ్ జరిగి 72శాతానికి ముగిసింది. 1700మంది పట్టభద్రులు ఓటును వినియోగించుకోలేకపోయారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,తహశీల్దార్ వెంకటలక్ష్మి,అడిషనల్ సెబ్ ఎస్పీ ఆదేశానుసారంతో పోలింగ్ ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు,పట్టభద్రుల ఓట్ల బ్యాలెట్ బాక్సులను అనంతపురానికి,శాసనమండలి బ్యాలెట్ బాక్సులను కర్నూలుకు తరలించారు.

ఓటర్లు ఉత్సాహంగా ఓటువేసిన వైనం

-కేంద్రాల్లో నీటి కొరత, ఓటర్లు జై బాలయ్య నినాదాలు

-బండిఆత్మకూరులో 1077 ఓట్లు నమోదు

ఫారం–7బిలో

బండిఆత్మకూరు, మార్చి 13, ప్రభాతవార్తః బండిఆత్మకూరు మండలంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల్లో ఉదయం 8 గంటలకే ఓటర్లు క్యూలో నిలిచున్నారు. పోలింగ్‌కేంద్రం వద్ద ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 2013 సంబంధించిన ఫారం–7బి పోటీచేసే అభ్యర్థుల జాబితా కనబడింది. గతంలో 2013లో సంబంధించిన పోస్టర్ అలాగే ఉంచి పేర్లు మాత్రం 2023లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు ఉండడం విశేషం ఇక కాకతాళీయమా లేకా అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీకలా అని తెలియాల్సి ఉంది. 2023లో ఉండాల్సిన సంవత్సరంలో 2013 సంవత్సరం పోస్టర్‌కనబడడంతో ఓటర్లు తికమకపడ్డారు. పట్టభద్రుల ఓటర్లకు సంబంధించి 331 పోలింగ్ స్టేషన్‌లో 1077 ఓట్లు పోల్ అయ్యాయి.ఇందులో పురుషులు 822, స్త్రీలు 255 ఓట్లు వేశారు. పోలింగ్ కేంద్రం వద్ద తాగునీటి సమస్య, మూత్రశాలలు, మరుదొడ్లు లేక ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వికలాంగులకు ర్యాంపు సౌకర్యం లేక అవస్థలు పడ్డారు. పోలింగ్ కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పరిశీలించి అక్కడున్న ఓటర్లను టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. పోలింగ్ కేంద్రం వద్ద బారీగా ఓటర్లు నిలబడ్డారు. అందులో తెలుగుదేశం పార్టీకి చెందిన యువకులు జై బాలయ్య, జై జై బాలయ్య అనే నినాదాలతో ఆప్రాంతం దద్దరిల్లింది. ఓటర్లు చైతన్యవంతులై ఓటువేశారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడున్న ఓటర్లకు వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటువేయాలని అభ్యర్థించారు. తాగునీటి సమస్య అధికంగా ఉందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరించేందుకు పోలింగ్ అధికారులకు అదేశాలు జారిచేశారు. జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, సిఐ రవీంద్రలు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

వగరూరు(మంత్రాలయం),మార్చి 13,ప్రభాతవార్త: మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వగరూరు రామిరెడ్డి(46) సోమవారం వేకువ జామున గుండెపోటుతో మృతి చెందారు.గత కొన్ని దశాబ్దాలుగా వగరూరు రామిరెడ్డి టిడిపి పార్టీకి నాయకుడుగా ఉన్నారు.టిడిపి పార్టీ తరుపున గ్రామ సర్పంచ్‌గా కొనసాగారు.గ్రామంలో టిడిపి పార్టీకి ఎదురులేని నాయకునిగా ఎదిగారు.అయితే ఆదివారం రాత్రి వరకు బాగానే ఉన్న రామిరెడ్డి వేకువజామున సమయంలో ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించేలోపు ప్రాణాలు వదిలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.రామిరెడ్డి మృతిపట్ల టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డిలు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.రామిరెడ్డి మృతి టిడిపి పార్టీకి తీరని లోటని అభివర్ణించారు. మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,ఎల్లారెడ్డి,చావడి వెంకటేష్,భాస్కర్‌రెడ్డి, హనుమంతు,అబ్దుల్,అమర్‌నాథ్‌రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతముగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగు

పోలింగు కేంద్రాలను చెక్ చేసిన అడిషినల్ యస్‌పి ప్రసాదు

కోవెలకుంట్ల,మార్చి 13,ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా సోమవారము ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగు నిర్వహించారు అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలోని ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగు నిర్వహించారు. ఈపోలింగు ఉదయం 8గంటల నుండి సాయంత్రము 4గంట ల వరకు నిర్వహించారు. పోలింగు ప్రశాంతము నిర్వహించడానికి సిఐఇ నారాయణరెడ్డి గట్టి బందో బస్తు ఏర్పాట్లు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా అన్ని కోలకుంట్ల సంజామల, దొర్నిపాడు ఉయ్యాలవాడ మండలాల్లో పోలింగు ప్రశాంతముగా నిర్వహించారు. ఇందులో కోవెలకుంట్ల మండలంలోని పట్ట భద్రుల కోసం స్థానిక గాందీసెంటరులో ఉన్న మోయిన్ స్కూలు నందు రెండు బూత్‌లు ఏర్పాట్లు చేశారు అందులో 354 పోలింగు బూతు 991 ఓట్లుకు గాను 794 ఓట్లు పోల్ కావడము జరిగింది. అలాగే పోలింగు బత్ నెంబరు 355లో 695ఓట్లకు గాను 566ఓట్లు పోల్ కావడము జరిగింది.అలాగే ఉపాద్యా ఎమ్మెల్సీ కోసం స్థానిక యల్‌యంకాంపౌండు నందు బూతు ఏర్పాట్లు చేశారు ఇందులో 210 ఓట్లకు గాను 187ఓట్లు పోల్ అయ్యాయి. ఈ పోలింగు నిర్వహణను యస్‌ఐ వెంకటరెడ్డి పర్యవేక్షించారు.అడిషనల్ యస్‌పి తనికీకోవెలకుంట్ల పట్టణంలోని నిర్వహిస్తున్న పట్టభద్రుల, ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహిణనను జిల్లా అడిషనల్ యస్‌పి ప్రసాదు తనికీ చేశారు,స్థానిక గాందీ సెంటలోని మెయిన్ స్కూలు జరుగుతున్న పట్టభద్రులు పోలింగు సరళిని అయన చెక్ చేశారు అనంతరము స్థానిక సర్కిల్ కార్యాలయంను తనికీ చేశారుజ. ఈయన వెంట సిఐ నారాయణరెడ్డి ,యస్‌ఐ వెంకటరెడ్డిలు ఉన్నారు.

శ్రీశైలం మల్లన్నకు సహస్రదీపార్చనలు

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి13,ప్రభాతవార్త : శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా స్వామిఅమ్మ